




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శుక్రవారం | 27 ఫిబ్రవరి 2026

పేజీలు 8



రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీనివాసరెడ్డి

### రెండు వందల కోట్లతో

# దివాలా!

- రియల్ వ్యాపారి భారీ మోసం..
- బాధితులకు ఐపీ టోపి..
- సంచలనంగా మారిన ఆర్థిక నేరం..

**డోన్,మేజర్ న్యూస్ :** అధిక వడ్డీలు ఆశచూపి రెండువందల యాభై కోట్ల రూపాయలతో ఇటీవల దేశం విడిచి వెళ్లిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీనివాసరెడ్డి అప్పు తీసుకున్న వారికి ఐపీ నోటీసులు ఇవ్వడం సంచలనంగా మారింది.తెలంగాణ రాష్ట్రం గద్వాల కోర్టు లో శ్రీనివాసరెడ్డి వారం ఈ నెల 18 న దాదాపు రెండువందల యాభై మంది కి ఐపీ నోటీసులు దాఖలు చేశారు. కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ లలో రియల్ ఎస్టేట్ పేరుతో వాటాలు అంటూ,అధిక వడ్డీల పేరుతో బడా బాబుల నుంచి కోట్లు దండు కున్న శ్రీనివాస రెడ్డి ఉన్న పలంగా దేశం విడిచి వెళ్లడం, దివాళా నోటీసులు దాఖలు చేయడంతో అప్పు ఇచ్చిన వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.డోన్‌లో పదుల సంఖ్యలో బాధితులు ఉన్నారు.అందులో డాక్టర్‌లు, న్యాయవాదులు,ఒక్క డోన్ లోనే దాదాపు యాభై కోట్లమేర అప్పులుఇవ్వగా, కర్నూల్, అనంతపురం,బెంగుళూర్ తదితర ప్రాంతాలలో మొత్తం రెండువందల యాభై కోట్ల మేర దివాళా నోటీసులు దాఖలు చేసాడు. ఈ భారీ ఆర్థిక నేరంపై గద్వాల కోర్ట్ లో మార్చి ముప్పైన విచారణ జరగనుంది.

## రూ.4 లక్షల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

-650 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం

-పోలీసుల అదుపులో ఆరు మంది నిందితులు..టాటా ఏసీ వాహనం


నకిలీ విత్తనాల దాడిలో పట్టుబడ్డ వాహనం

2లో

### వైభవంగా కానసాగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి


# బ్రహ్మోత్సవాలు



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలంలో అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఆరవ రోజైన గురువారం దిగువ అహోబిలం లోచీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లు శేష వాహనంపై అహోబిల మాడవీధుల గుండా విహరించారు.

మిగతా 2లో

- దిగువలో శేష వాహనంపై విహరించిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారు
- ఎగువలో ఉత్సవ మూర్తులకు గ్రామోత్సవం
- ఎగువలో రాత్రి శరభ, దిగువలో చంద్రప్రభ వాహనంపై అహోబిలేశ్వరులు



## తెలుగుగంగ ప్రధాన కాలువకు గండి

- నెలలోపు రెండుసార్లు ప్రధాన కాలువకు గండి
- నాసిరకం పనులు చేయడంతోనే దుస్థితి..

**బండిఆత్మకూరు,మేజర్‌న్యూస్ :** వెలుగోడు బాలెన్సింగ్ రిజర్వాయర్‌లో అంతర్భాగమైన తెలుగుగంగ ప్రధాన కాలువకు నెల రోజులలోపే రెండుసార్లు గండిపడటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

మిగతా 2లో


తెలుగుగంగ కాలువకు గండి పడిన దృశ్యం

### కల్తీనెయ్యి తయారీ కేంద్రం పై

# విజిలెన్స్ దాడులు

- భారీగా కల్తీ నెయ్యి నిల్వలు స్వాధీనం..
- ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** కల్తీ నెయ్యిని తయారు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న తయారు దారులపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ సిఐ పవన్ కిషోర్, అర్బన్ సిఐ మహేశ్వర రెడ్డిలు తెలిపారు.గురువారం పట్టణంలోని ఎరుకల కాలనీలో నివాసముంటు ఓ ఇంటిని కేంద్రంగా చేసుకొని కల్తీ నెయ్యిని తయారు చేసే కేంద్రంపై

మిగతా 2లో


తయారి కేంద్రంలో చేసిన క ల్తీనెయ్యిని పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

### హత్య కేసులో ముద్దాయికి

# జీవిత ఖైదు


బోయ గిడ్డయ్యను జైలుకు తరలిస్తున్న పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నింధితుడు బోయ గిడ్డయ్య అలియాస్ సంతెన్నకు జీవిత ఖైదు విధిస్తూ

మిగతా 2లో

### హత్య కేసులో

# నలుగురు ముద్దాయిలు అరెస్టు

2లో


మాట్లాడుతున్న డిఎస్పీ బాబు ప్రసాద్

సూర్య www.suryaa.com



# వైభవంగా కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మ వార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గ్రామో త్సవంలో భాగంగా శేష వాహనంలో ఆసీనులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి,భూదేవి అమ్మవార్లను శ్రీ రామానుజాచార్యుల ఆలయం వద్దకు తీసుకొని వచ్చారు. అక్కడ పూజలు నిర్వహించిన అనంతరంఅహోబిలం మఠం వద్దకు గ్రామోత్సవం తరలి వెళ్ళింది. అక్కడ అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శేషు వాహనంలో ఆశీనుడైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులైన శ్రీ ప్రహ్లాద వరద స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు అర్చకులు పంచామృత అభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ ప్రహ్లాద వరద స్వామి చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా అర్చకులు శ్రీ ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేకంగా అలంకరణలు జరిపి పూజలు నిర్వహించిన అనంతరం చంద్ర ప్రభ వాహనంలో అహోబిలం మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

**ఎగువ అహోబిలంలో :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో గురువారం శ్రీ జ్వాలా నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు ఎగువ అహోబిలం మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం శ్రీ జ్వాలా నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు వేద మంత్రాల మధ్య పంచామృత అభిషేకం నిర్వహించారు. రాత్రి శ్రీ జ్వాలా నరసింహ స్వామి శరభ వాహనంలో ఆసీనులను చేసి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

**నేడు అహోబిలంలో :** ఎగువ అహోబిలంలో శుక్రవారం ఉదయం శ్రీ జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు గ్రామోత్సవం ఉంటుందని దేవస్థానం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వి ఎల్ ఎన్ రామానుజన్ తెలిపారు. మధ్యాహ్నం అభిషేకం,రాత్రి పొన్ను చెట్టు వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఉదయం మోహిని అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మధ్యాహ్నం ఉత్సవ మూర్తులకు అభిషేకం, రాత్రి శరభ వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

# తెలుగుగంగ ప్రధాన కాలువకు గండి

(మొదటి పేజీ తరువాయి)

గత నెలలో జిసి పాలెం గ్రామ సమీపంలో తెలుగుగంగ ప్రధాన కాలువకు గండిపడటంతో కాలువలో ప్రవహిస్తున్న నీరు వృధాగా పారిపోయింది. విషయం తెలుసుకున్న తెలుగుగం అధికారులు హుతాహుతీన సంఘటనా స్థలానికి చేరుకుని జెసిబిల సహాయంతో గండిని పూడ్చారు. నెల రోజుల్లోపే మరోచోట జిసి పాలెం, నారాయ ణాపురం గ్రామాల మధయ 4వ బ్లాక్‌లో గురువారం ఉదయం గండిపడి జిసి పాలెం, నారాయణాపురం గ్రామాల వరి పైర్లపై నీరు ప్రవహించింది. వరి పంటలు కొన్ని కంకి దశకు చేరుకోగా మరికొ న్ని పొట్ట దశలో ఉన్నాయి. హఠాత్తుగా తెలుగుగంగ కాలువలోని నీరు పంట పొలాలపై చేరడంతో ఆయా గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటల పొలాలు దెబ్బతింటాయని లక్షల రూపాయలు వెచ్చించి పంటలు సాగు చేశామని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుగంగ ప్రధాన కాలువకు లైనింగ్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో సరైన పద్ధతిలో లైనింగ్ పనులు చేపట్టకపోవడంతోనే పలుమార్లు గండ్లు పడుతున్నాయని రైతులు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య తాగు, సాగునీటి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబడిన తెలుగుగంగ ప్రధాన కాలువకు ఇలాంటి దుస్థితి రావడం ఆందోళన



తెలుగుగంగ కాలువకు గండి పడిన దృశ్యం

కలిగిస్తుందని రైతులు పేర్కొన్నారు. తెలుగుగంగ ప్రధాన కాలువ వలన శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది అలాగే నంద్యాల గ్రామీణ ప్రాంతం, గోస్పాడు మండలాలతో పాటు మరికొన్ని మండలాల ప్రజలు మూడు పూటలా అన్నం తినే అవకాశం ఉందని తెలియజేశారు. అలాంటి అన్నం పెట్టే తెలుగుగంగ ప్రధాన కాలువకు నాసిరకం కాంట్రాక్టర్ల చేత పనులు చేయిస్తే అన్నదాతకు కడుపు నిండే అవకాశం లేకుండా పోతుందని అన్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుగంగ అధికారులు గండి పడిన చోట జెసిబిల సహాయంతో గురువారం సాయంత్రంలోపు మట్టితో గండిని పూడ్చివేశారు.

# హత్య కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు

ః– డిఎస్పీ బాబు ప్రసాద్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** హత్య కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డిఎస్పీ బాబు ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన రాత్రి పాత బస్టాండ్‌లోని అనిల్ బార్ దగ్గర ఫిర్యాదిమారుతి, ఫిర్యాది బాబాయ్ విజయ్‌తో పాటు ముద్దాయిలు మద్యం తాగి ఉండి ఫిర్యాది బాబాయ్ విజయ్‌ని మద్యం తీసుకుని రమ్మంటే మాట వినలేదని గొడవ పడ్డారన్నా రు. ఈ విషయంలో కసి పెంచుకున్న ముద్దా యిలు తెలుగు నగేష్, తెలుగు రాజు, ఎరుకలి



స్వాధీనం చేస్తుకున్న కత్తులు, పంచ్, ఆటో తాళం

రాముడు, తెలుగు ఈరన్నలు నలుగురు ఖండేరిలోని ఐటిఐ కాలేజీ దగ్గరకి ఆటోలో వెళ్లి ఫిర్యాది, ఫిర్యాది బాబాయ్ విజయ్‌తో గొడవ పడి కత్తులు, కర్రలతో దాడి చేస్తుండ గా విషయం తెలుసుకున్న మృతుడు అమర చింతల మనోహర్ అక్కడికి వెళ్లగా ముద్దాయి లు అతనిని కొట్టి ఎడమ వైపు మెడపైన కత్తితో పొడవగా మనోహర్ అక్కడే కింద పడిపోయినాడు. బంధువులు చికిత్స నిమిత్తం జిజిహెచ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయాడని చెపారన్నా రు.ఫిర్యాదులు గాయాలపాలైనట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టి గురువారం జొహరాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద డిఎస్పీ, సిఐ, ఎస్ఐలు చంద్ర, ఖాన్‌లు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్య నేరానికి ఉపయోగించిన ఆటో, రక్తపు మరకలు కలిగిన రెండు కత్తులు, నకులు (పంచ్)ను సీజ్ చేసినట్లు తెలిపారు. అరెస్టు తర్వాత ముద్దాయిలను కోర్టు ముందు హాజరు పరిచినట్లు డిఎస్పీ తెలిపారు.

# చీర,చిలకల దండలు అహోబిల మఠాధిపతికి అందజేత

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతేంద్ర మహాదేశికన్ కు గురువారం చీర చిలకల దండను అందజేశారు.శ్రీ అహోబిల నరసింహ స్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగే నాచ్చియార్ తిరుక్కోలం సందర్భంగా తమిళనాడు రాష్ట్రం లోనిశ్రీ విల్లిపుత్తూర్ ఆండాళ్ అమ్మవారికి ధరింప చేసిన చీర చిలుకలు దండలను శ్రీ విల్లిపుత్తూర్ ఆండాళ్ సన్నిధి అర్చకులు సుదర్శన్ స్వామి తీసుకొని రావడం జరిగింది. చీర చిలకలను దండలను అహోబిల పీఠాధిపతి కి అందజేశారు.



# రూ.4 లక్షల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఉన్న గోనెగండ్ల ప్రాంతం నుంచి కర్నూల్ కి తెచ్చి నకిలీ విత్తనాలు అమ్ముతున్న ముఠాను గురువారం స్థానిక సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.నాలుగు లక్షల రూపాయల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకొని విత్తనాలను, అరెస్టు చేసిన నిందితులను నాలుగో పట్టణ పోలీసులకు అప్పచెప్పారు.వివరాల్లోకెళ్తేకర్నూలుజిల్లాఎమ్మిగనూరు నియోజకవర్గం లో ఉన్న గోనెగండ్ల మండలం బైలుప్పుల గ్రామానికి చెందిన రామకృష్ణ,కురువ వీరేష్, కురువ వెంకటేశ్వర్లు ముగ్గురు కలిసి తెలంగాణ రాష్ట్రానికి చెందిన బండారి బాలకృష్ణ, బోబు చిన్నయ్య,శివలింగప్ప అనే ముగ్గురు వ్యక్తులకు పట్టణంలోని కోడుమూరు రోడ్డులో ఉన్న కింగ్ ప్యాలెస్ వద్ద నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తుండగా వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న పత్తి విత్తనాలను బుధవారం రాత్రి సిసిఎస్ పోలీసులు సిఐ పూల రామకృష్ణ, శ్రీనివాస్ నాయక్ ,సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు.అనంతరం కల్లూరు మండల అగ్రికల్చర్ అధికారులు విష్ణువర్ధన్ రెడ్డి కల్లూరు మండల అగ్రికల్చర్ అధికారి కర్నూల్ అగ్రికల్చర్ ఏవో రూపస్ రోనాల్డ్ లకు సమాచారం అందించి వారి ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి అనంతరం నాలుగో పట్టణ పోలీసులకు నిందితుల ను , నకిలీ పత్తి విత్తనాలను అప్పజెప్పారు. తదుపరి విచారణ కొనసాగిస్తామని నాలుగో పట్టణ పోలీసులు తెలిపారు.

# కల్తీనెయ్యి తయారీ కేంద్రంపై విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ పవన్ కిషోర్, అర్బన్ సిఐ మహేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి కల్తీనెయ్యి గుట్టురట్టు చే య్యడం జరిగిందన్నారు. కల్తీ నెయ్యి తయారు చేస్తున్న ఇంటిపై దాడి చేయగా కల్తీ నెయ్యి తయారికి వాడే ముడి సరుకును , కల్తీనెయ్యిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కల్తీ నెయ్యి తయారు కేంద్రంలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నామన్నారు. తయారి కేంద్రంలో లభించిన నెయ్యి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరిగిందని, నివేదికలు వచ్చిన తర్వాత నెయ్యిలో ఏ మాత్రం ప్రమాదకరమైన రసాయనాలు ఉన్నాయనే విషయం తెలుస్తుందన్నారు. అలాగే కల్తీ నెయ్యి తయారికి సంబంధించి ఎంత మంది ఉన్నారు, ఎక్కడి నుంచి వస్తుంది, ఎవ్వరు ముడి సరుకును, నెయ్యి తయారికి వాడే రసాయనాలను ఎవ్వరు సరఫరా చేస్తారు అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. ఈ దాడుల్లో జిల్లా ఆహార భద్రత అధికారులు వెంక టరాముడు, కాశీం వలి, అగ్రికల్చర్ ఏఓ విశ్వనాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కమలాదేవి గురువారం తీర్పునిచ్చా రు. గూడూరు గ్రామానికి చెందిన 8ఏళ్ల బాలిక హత్యకు గురైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో నింధితుడు బోయ గిడ్డయ్య అలియాస్ సంతెన్నపై దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేసి విచారణ చేపట్టారు. నింధితుడు బోయ గిడ్డయ్యపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కమలాదేవి జీవిత ఖైదుతో పాటు రూ. 7వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 2నెలల 15రోజుల పాటు జైలు శిక్ష ఉంటుందని తీర్పులో చెప్పారు. మరో నింధితుడు బోయ తలారి రంగడును సాక్ష్యాల లోపం కారణంగా విముక్తి కల్పించారు. ఈ కేసును సమర్ధవంతంగా దర్యాప్తు చేసి నింధితుడికి శిక్ష పడేలా అప్పటి కర్నూలు రూరల్ సిఐ నాగరాజు యాదవ్ కృషి చేశారు. ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబునాయుడు, ఎస్ఐ ధనుంజయ, కోర్టు కానిస్టేబుల్‌లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# పరిశ్రమల సహకారంతో ఉపాధి మేళా

– రామకృష్ణా విద్యాసంస్థల ఛైర్మెన్ డా.రామక్రిష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల సహకారంతో రామ కృష్ణా విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉపాధి మేళాను నిర్వహిస్తున్నట్లు రామకృష్ణా విద్యాసంస్థల ఛైర్మెన్ డా.రామక్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉపాధి మేళా వివరాలను వెల్లడించారు. ఈనెల 28న నంద్యాల పట్టణంలోని



మాట్లాడుతున్న రామకృష్ణా విద్యాసంస్థల ఛైర్మెన్ డా.రామక్రిష్ణారెడ్డి

వివేకానంద ఆడిటోరియంలో స్వర్ణ భారతి ట్రస్ట్ సంయుక్తంగా మేళాను నిర్వహిస్తుందన్నారు. ఫ్రెషర్స్‌కు వంద శాతం ఉచిత శిక్షణతోపాటు ప్లేస్‌మెంట్ సపోర్టు ఉంటుందన్నారు. ట్రైనింగ్ సమయంలో రూ.5వేల గౌరవ వేతనం ఇస్తారన్నారు. మైక్రోబయాలజిస్ట్ క్వాలిటీ కంట్రోల్ 30 పోస్టులు, ప్రొడక్షన్ మెషిన్ ఆపరేటర్ స్టెరైల్ ఫార్ములేషన్స్ 30 పోస్టులు, కెమిస్ట్ ప్రొడబుక్షన్ మరియు ఎక్విపిమెంట్ తయారీ 30 పోస్టులు ప్రొడక్షన్ ఎక్విప్మెంట్ ఆపరేటర్ 30 పోస్టులు ప్రముఖ పరిశ్రమలైన అరబిందో, సిప్లా, హెటేరో, బయోలాజికల్ ఇ లిమిటెడ్, డా. రెడ్డీస్ లాబ్స్ వంటి మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్హత ఇంటర్, బిఎస్సీ, డి.ఫార్మసీ నుంచి ఎం ఫార్మసీ వరకు, డిప్లమా అన్ని విభాగాలు కెమికల్ ఇంజనీరింగ్, ఇతర లైఫ్ సైన్స్ గ్రాడ్యుయేట్లు 2023 నుంచి 2025లో ఉత్తీర్ణులు మాత్రమే అర్హులు అన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డీన్ ఆఫ్ అకడమిక్ ప్రగతిరెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, ప్లేస్మెంట్ ఆఫీసర్ యు.వి.ఎస్.కుమార్, కె.ఎస్.కుమార్, తదితరలు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం 9492099091 సంప్రదించాలని కోరారు.

# గ్రామ పంచాయతీ బకాయిలు వెంటనే చెల్లించండి



**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయితీలో ఇటీవల పలు వేలాలు పాడిన వారు తమ బకాయిలను చెల్లించకపోతే వారికి గ్రామ పంచాయితీలు కల్పించే అన్ని వసతులు రద్దు చేస్తామని డోన్ డివిజనల్ డెవెలప్‌మెంట్ ఆఫీసర్ నరసింహా రెడ్డి హెచ్చరించారు. గురువారం ఆయన బనగానపల్లె మేజర్ గ్రామ పంచా యితీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వేలం పాట పాడి బకాయిలు చెల్లించని వారిని హెచ్చరించారు. వాహనా ల స్టాండ్ 20లక్షల వేలం పాటలో పాటదా రుడు 4లక్షలు మాత్రమే చెల్లించాలని 16 లక్షల బాకాయి ఉందని అలాగే దినవారం మార్కెట్ పాట దారుడు రూ.20లక్షల 12వేలకు పాటపాడి రూ.5లక్షలు మాత్రమే చెల్లించారని ఇంకా రూ.15లక్షల12వేల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. జంతు వధశాల వేలం పాటలో రూ.2లక్షలు చెల్లించవలసి ఉండగా లక్ష మాత్రమే చెల్లించారని డి.డి.ఒ నరసింహా రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే పలుసార్లు నోటీసులు ఇచ్చామని చివరకు వారికి జప్తు నోటీసులు కూడా ఇవ్వాలని గ్రామ పంచాయితీ అధికారులకు డిడిఒ ఆదేశించారు. కులాయి పన్నులు, ఇంటి పన్నులు బకాయిలు చెల్లించని వారిని కూడా వారికి కల్పించే వసతులు, సౌకర్యాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె గ్రామ పంచాయితీ ఈ.ఒ సతీష్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపిడిఒ బాలాంజనేయులు, వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపిడిఒ తిరుమలేష్ రెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కలెక్టర్ కార్యాలయాలు ముట్టడి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** రాష్ట్రంలోని అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాం డ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అంగన్ వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భం గా ఏపి అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు ఎస్.చాందినీ ఆద్వర్యంలో అంగన్‌వాడి అసోసియేషన్ నాయకురాలు రజనీదేవి, యశోద, సులోచ నమ్మ, కళావతమ్మ, రేణుకమ్మలు రిలే నిరాహార దీక్షులు కొనసాగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే రిలే నిరాహార దీక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్లపై ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదని, కావున 27వ తేది శనివారం ప్రతి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయాల ముట్టడి చేయాలని రాష్ట్రంలో ఉన్న మూడు సంఘాలు నిర్ణయించాయన్నా రు. కావున మన జిల్లా నుండి వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అంగన్‌వాడి వర్కర్లకు ఆమె పిలుపునిచ్చారు. అందులో భాగంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా




తహశిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడి నాయకురాలు

మార్చి 2వ తేది విజయవాడలో జరిగే బహిరంగ ర్యాలీకి వేలాదిమంది అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వానికి మన సత్తా ఏంటో నిరూపించాలని ప్రాజెక్ట్ కార్యదర్శి సుజాత అంగన్‌వాడి వర్కర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి, వెల్దుర్తి అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# ముగిసిన తలనీలాల వేలంపాట

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేములలో వెలిసిన శ్రీ మూల పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా తలనీలాల వేలంపాటను ఆలయ అధికారి టి హనుమంతరావు, ఆలయ చైర్మన్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ తలనీలలో వేలంపాటలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి టి హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం నాడు జరిగిన తలనీలాల వేలంపాట లో గడివేముల మండలం గ్రంధి వేముల గ్రామానికి చెందిన జె శ్రీనివాసులు ఒక లక్ష 92000 పాటను పాడి దక్కించుకున్నట్లు ఆలయ అధికారి తెలిపారు. అనంతరం శ్రీ మూల పెద్దమ్మ దేవస్థానం నందు హుండీని లెక్కించారు. ఈ లెక్కింపులో 3,58220 వేల రూపాయలు ఆదాయం వచ్చిందని ఆలయ అధికారి హనుమంతరావు తెలిపారు. తలనీలలో వేలం పాట పాడిన నిర్వాహకుడు మార్చి నెలలో మూల పెద్దమ్మ జాతరలో వచ్చే భక్తుల



తల వెంట్రుకలను ఆయన తీసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో పర్యవేక్షణ అధికారి హరిచంద్ర రెడ్డి మరియు చైర్మన్ దేశం రమణారెడ్డి,రమేష్ బాబు, పకీరయ్య ఆలయ సిబ్బంది రామసుబ్బయ్య మరియు పాటాదారులు, వాల్మీకి పెద్దలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలపై మంత్రివర్గ భేటీలో మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** అమరావతి సచివాలయంలో 5వ బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి యానం నారాయణ రెడ్డి అధ్యక్షతన ఉప సంఘం భేటీలో మంత్రులు పి. నారాయణ, బి.సి జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ యాదవ్, పొట్టిపాటి రవి, మండిపల్లె రాంప్రసాద రెడ్డి తదితర ఉన్నతాధికారు లు సుదీర్ఘ చర్చలో పాల్గొన్నారు. మహాకుంభ మేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దాదాపుగా 8 నుండి 10కోట్ల మంది పుష్కర స్నానం ఆచరించే అవకాశం ఉందని అంచనా వేశారు. 2027 జూన్ 26 నుండి జులై 7వరకు జరిగే గోదావరి పుష్కరాలు ఆరు జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. వర్షాకాలంలో రహదారుల



నిర్మాణానికి ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నందున వేసవిలో రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టాలని శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక ఆఫీసర్లను నియమించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.


# 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్యాడ్స్ అందజేత




**తుగ్గలి,మేజర్ న్యూస్:** మండలం పరిధిలోనే జొన్నగిరి లోనే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలు రాయనున్న 120 మంది విద్యార్థులకు విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్, టిడిపి నాయకులు మిద్దె వెంకటేష్ యాదవ్ లు పంపిణీ చేశారు. గురువారం జొన్నగిరి జెడ్పి పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు సరస్వతి పూజ చేశారు. ఈ పూజలో పాల్గొన్న మిద్దె సోదరులు రవికుమార్ యాదవ్, వెంకటేష్ యాదవ్‌లు విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు అవసరమైన ప్యాడ్స్ ను తమ సొంత డబ్బులతో కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మార్చి నెలలో జరుగుతున్న పరీక్షల లో బాగా రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కూడా తాము అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజా మోహన్ రావు, టిడిపి నాయకులు బాలన్న, సురేషు, సిఆర్పి నగేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీఎం చర్చి శిఖరం నిర్మాణానికి విరాళం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం కడివెళ్ల గ్రామంలో ఏబీమ్ శిఖరం నిర్మాణానికి వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కెఆర్ మురహరి రెడ్డి రూ.లక్ష విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏ.బీ.ఎం సంఘం నిర్వాహకులు సులోమాన్, రాజన్న, జమ్మన్న, సుధాకర్, జీవరత్నం, శాంతన్న,కానిపోగు పెద్దయ్య, అలీషా, రాముడు, బాబు తదితరులు పాల్గొన్నారు.




విరాళం అందజేస్తున్న దృశ్యం

# పీఠాధిపతి ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం అభివృద్ధి



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కందిమల్లయపల్లి బ్రహ్మంగారిమఠం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం అనువంశిక పరంపరాధిన 8వ తరం12వ మఠాధిపతిగా శ్రీ శ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి పట్టాభిషేకం మఠం ఆస్థాన సిద్ధాంతలు పురోహితులు వేదమంత్రాల మధ్య గురువారం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా ఆళ్లగడ్డ రామాచారి విశ్వకర్మ మాట్లాడుతూ వెంకటాద్రి స్వామి వారి ఆధ్వర్యంలో మఠం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆధ్యాత్మిక కేంద్రంగా వీరార్జిలుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కిరణ్ కుమార్ ఆచారి ,గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ సభ్యుడు మరియు ఎక్స్ కౌన్సిలర్ మాధవాచారి ,పులివెందుల చిత్తూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకుడు బాల చారి,చిత్తూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దయానంద చారి ,ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ – ఇద్దరికి గాయాలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** ఆస్పరి – దేవనకొండ రోడ్డు ముత్తుకూరు గ్రామ ముఖ ద్వారం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన గురువారం చోటు చేసుకొంది. అనంతరం సిఐ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆస్పరి–దేవనకొండ రోడ్డులోఒక వాహనం వెనుక కూర్చోని ప్రయాణీస్తున్న మోడల్ స్కూలు 7వ తరగతి చదువుతున్న విద్యార్థి గొల్ల లింగేష్ అనే విద్యార్థికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుత్రికి తరలించారు. దేవనకొండకు చెందిన నరసింహులు ఏపి 3100 అనే వాహనంలో ప్రయాణీస్తున్న నరసింహులు అనేవ్యక్తికి గాయాలు కావడంతో చికిత్స నిమి త్తం ఆస్పరిలోని స్టార్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్న సిఐ తెలిపారు.

# రెండు మోటారు సైకిళ్లు ఢీ – వ్యక్తి మృతి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో రెండు మోటార్లు ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకొంది. ఎఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మిగనూరుకు చెందిన పరమేశప్ప జయమ్మల కుమారుడు చంద్రశేఖర్(27) స్టార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా వర్క్ ఫ్రమ్ హోమ్ పనిచేస్తున్నాడు. తన సొంత పనుల నిమిత్తం మోటారు సైకిల్ పై ఆదోనికి వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా, మాధవరం గ్రామం అట్ట డబ్బాల ఫ్యాక్టరి సమీపంలో మాధవరం గ్రామానికి చెందిన పదవ తరగతి చదువుతున్న రంగనాథ్ ఉదయం స్కూటర్‌పై స్కూలుకు వెళ్తూ, రెండు మోటారు సైకిళ్లు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా, అప్పుడే చంద్రశేఖర్ మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. అదేవిధంగా మెరుగైన చికిత్స నిమిత్తం రంగనాథ్ ఉదయంను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.



# టిడిపి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

-టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి పనులు చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మైనింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ గిరిగేట్ల తిమ్మయ్య చౌదరి అన్నారు. గురువారం గిరిగేట్ల గ్రామంలో రూ 30 లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులకు తిమ్మయ్య చౌదరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిమ్మయ్య చౌదరి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేసి చూపిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలింగయ్య, తెలుగు యువత మండల అధ్యక్షులు సత్య ప్రకాష్, టిడిపి నాయకులు బోలా భీమలింగ, బోలా మల్లికార్జున, బోల రంగస్వామి, బోలా రామాంజనేయులు, పగిడిరాయి నక్కల దామోదర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.


నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న తిమ్మయ్య చౌదరి

# వెంకటగిరి వృషభాలకు ప్రథమ బహుమతి



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని బోయబొంతిరాళ్ళ గ్రామంలో శ్రీ సుంకులా పరమేశ్వరీదేవి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా వృషభాలకు బండలాగుడు పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శంశకశ్రేయ వృషభాలు ప్రథమ బహుమతిని గెలుచుకున్నాయి.అలాగే ద్వితీయ బహుమతిని తుగ్గలి మండలం మారెళ్ల గ్రామానికి చెందిన వి.లాల్ ఖాసీం వృషభాలు తృతీయ బహుమతిగా శంశకశ్రేయ వృషభాలు నాల్గవ బహుమతిగా డోన్ మండలం సి.శకుంతల గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి వృషభాలు గెలుచుకున్నాయి. అలాగే పొట్టేళ్ళకు నిర్వహించిన పందెంలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. 27న శుక్రవారం ఉదయం శ్రీ సుంకులాపరమేశ్వరీదేవి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహిస్తున్నట్లు బోయబొంతిరాళ్ళ గ్రామస్తులు తెలిపారు.



# బంగారు కుటుంబాలకు సమగ్ర సాయం వేగవంతం

**- వ్యవసాయ పనితీరు పురోగతిలో జిల్లా ముందంజలో నిలపాలి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా అమలు చేస్తున్న పి4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర జీరో ప్రాపర్టీ పి4 కార్యక్రమం, కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్, తదితర అంశాలపై ఏపీ ప్రభుత్వ ఆర్థిక అండ్ ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజకుమారి, సిపిఓ ఓబులేసు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫర్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 44,079 బంగారు కుటుంబాలను గుర్తించామని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. కుటుంబాలకు మార్గదర్శులను నియమించి త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని అధికారులకు తెలిపారు. వారికి సాయాన్ని మార్గదర్శుల ద్వారా సమర్థవంతంగా అందజేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన మార్గదర్శుల వివరాలను మార్చి మొదటి వారంలోపు సమర్పించాలని నియోజకవర్గ విజన్ ప్లాన్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. బంగారు కుటుంబాలకు వైద్య సంబంధిత అత్యవసర అవసరాలు ఉంటే డా.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.25 లక్షలు, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ.5 లక్షలతో ఉచిత వైద్యం లభిస్తుందని తెలిపారు. అర్హత ఉన్న కుటుంబాలకు పథకాలపై అవ గాహన కల్పించాలని తెలిపారు. చికిత్స కోసం ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం, ఫోన్ ద్వారా నమోదు సౌకర్యం అందుబాటులో ఉన్నట్లు వారికి తెలియజేయాలని అన్నారు. నియోజకవర్గ విజన్ ప్లాన్ నోడల్ అధికారులు పూర్తిగా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాను వ్యవసాయ రంగంలోని కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్‌లో, స్థూల దేశీ ఉత్పత్తి పెంపులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని తెలిపారు. జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకురావడంలో వ్యవసాయ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అభినందించారు. మహానంది మండలంలో తలసరి ఆదాయం అధికంగా ఉన్నప్పటికి పగిద్యాల, గోస్పాడు, నందికొట్కూరు మండలాల్లో తలసరి ఆదాయం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మండలాల్లో ఆదాయం పెంపునకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని విజన్ ప్లాన్ యూనిట్ సిబ్బందిని ఆదేశించారు. పేదరిక నిర్మూలన, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ పురోగతి అంశాలను సమన్వయంతో అమలు చేస్తూ జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి స్పష్టం చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

## నిరాశ్రయుల వసతి గృహాన్ని,అమ్మ వృద్ధుల శరణాలయాన్ని

# న్యాయమూర్తి తనిఖీ

**కర్నూలు ,కల్చరల్ మేజర్‌న్యూస్ :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు పట్టణంలోని మద్దూర్ నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని, అమ్మ వృద్ధుల శరణాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబంధించిన రిజిస్టర్ లను అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికి అందించే భోజన, వసతి, వైద్య సదుపాయాలను గురించి తెలుసు కొని సంతృప్తి వక్తం చేసారు. వృద్ధులకు నిరాశ్రయులకు ఏవైనా సమస్యలుంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు కాల్ చేస్తే వారి చట్టపరమైన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.న్యాయ వాది రాంపుల్లయ్య, వసతి గృహ నిర్వాహకురాలు శకుంతల పాల్గొన్నారు.



# 28 లోగా వందశాతం పన్నులు వసూలు చేయాలి


పంచాయతీ సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎల్పీవో తిమ్మక్క

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 28 లోపు అన్ని గ్రామాల్లో వందశాతం పన్నులు వసూళ్లుచేయాలని ఆదోని డీఎల్పీవో తిమ్మక్క పంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్ల మేజర్ పంచాయతీని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పన్నుల వసూళ్ళ విషయంలో సూచనలు సలహాలు అందజేశారు. ఇప్పటి వరకు ఎంత శాతం పన్నులు వసూళ్లు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. పన్ను ఆన్లైన్లోచెల్లింపు చేయాలని కోరారు. గ్రామంలో ఇంటి, కొళాయి, దుఖానాల పన్నులు ఎలా వసూళ్లు అవుతున్నాయ దీని కార్యదర్శి సతీష్ను అడిగి తెలుసుకున్నారు. అరకొరగా మిగిలిన పెండింగ్ పన్నులను మార్చి 15లోపు పెనాల్టీ తో వసూళ్లు చేయాలని ఆదేశించారు. వేసవి సమీపిస్తుండటంతో గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ముదస్తు చర్యలు తీసుకోవాలని శుభ్రమైన నీటిని కొళాయిలకు విడుదల చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయ ల వనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కుమార్, శానిటరిఇన్స్పెక్టర్ మలాంగ్, సుబాన్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** రానున్న వేసవి కాలంలో పట్టణ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలో ఉన్న ఎస్.ఎస్ ట్యాంక్, గుడికల్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నీటి ప్రవాహం, వేసవి సమయంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం చెరువులో నీటి నిల్వ ఉందని, ప్రజలకు ఎటువంటి తాగునీటి ఇబ్బంది లేదనని, ప్రతిరోజు మాదిరిగానే కొళాయిలకు యధావిధిగా నీటి సరఫరా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఈ నీరజ, ఏ.ఈ. కరుణాకర్, కాంట్రాక్టర్ తిమ్మరాజు పాల్గొన్నారు.


చెరువును పరిశీలిస్తున్న కమిషనర్

## పారిశుద్ధ్య పనులు చేపట్టిన గ్రామ పంచాయతీ అధికారులు



మురికినీటిని తోడేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఇలా అయితే రోగాలకు స్వాగతం పలికినట్లే... అనే కథనం గురువారం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయితీ అధికారులు స్పందించారు. ఇందులో భాగంగా గురువారం వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి కే.లక్ష్మినాథ్ పారిశుధ్య కార్మికులతో మురికినీటితో పాటు, చెత్తచెదారాన్ని తొలగించారు.

# సీఐతో రాజీ కుదుర్చుకున్న అడ్వకేట్

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్ :** ఇటీవల నాల్గవ పట్టణ సీఐ విక్రమ సింహ ఓ కేసు విషయంలో న్యాయవాది పవన్ కుమార్ పై దాడి చేసిన విషయం పాఠకులకు విధితమే. అయితే గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరాకి వినతిపత్రంఅందజేశారు.ఈ వినతిలో అడ్వకేట్ పవన్ కుమార్ సీఐతో తనకు జరిగిన సమస్యను ఇరువురు చర్చల ద్వారా సఖ్యంగా పరిష్కరించుకున్నామని పేర్కొన్నారు. ఈ విషయానికి సంబంధించి ఎవరి ప్రమేయం కాని ప్రభుత్వ బలం కానీ లేదని తెలిపారు.




# బాలసదనం అనాధ పిల్లలకు స్కూల్ బ్యాగులు అందజేత



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణ శివార్లలోని బాలసదనం లోని అనాథ పిల్లలకు గురువారం కాకనూరు మణికంఠేశ్వర్ రెడ్డి (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి) స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన కాకనూరు రాజేశ్వర్ రెడ్డి (రైతు) కుమారుడు మణికంఠేశ్వర్ రెడ్డి పంజాబ్ రాష్ట్రంలో ఇండియన్ ఫారెస్ట్ అధికారిగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకాయాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భాస్కర్ యాదవ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి, బాలసదన్ సూపరిండెంట్ రోజా రాణి, కంప్యూటర్ ఆపరేటర్ విజయభారతిలు ఉన్నారు.

అభయాంజనేయ స్వామి విగ్రహం

# ఏర్పాటుకు భూమి పూజ



**గడివేముల మేజర్ న్యూస్:** నంద్యాల నందికొట్కూరు ప్రధాన రహదారిలోని గడివేముల సమీపంలో గల పొలిమేర చింతమాను సమీపంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు భూమి గురువారం పూజ నిర్వహించారు. భక్తుల సహకారంతో అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భూమి పూజ కార్యక్రమంలో భక్తులు జైశ్రీరామ్ జై ఆంజనేయస్వామి అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమరోగింది. త్వరలోనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిష్ట కార్యక్రమం చేపడతామని నిర్వాహకులు పోతం విజయకుమార్ రెడ్డి, మంజుల వెంకటరమణ, కురువ శివ సాయి, అమర్నాథ్ రెడ్డిలు తెలిపారు. అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు కోరారు. పార్టీలకతీతంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, అన్ని పార్టీలకు చెందిన నాయకులకు, స్వామివారి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శిరిడీ సాయి స్కూల్లో ఫేర్వెల్ డే వేడుకలు



నృత్యం చేస్తున్న బాలికలు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణం లోని శ్రీ షిరిడి సాయి హై స్కూల్లో కరస్పాండెంట్ వైఎన్ సాయి ప్రభాకర్ ప్రిన్సిపాల్ శోభ రాణి ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈ ఫేర్వెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అపుస్మా నియోజవర్గం అధ్యక్షులు టీ అమీర్ భాష విచ్చేశారు. అమీర్ భాష మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలు ఫలితాలలో ఉన్న తశ్రేణిలో రాణించాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసు కురావా అన్నారు. సమాజంలో సంస్కారవంతమైన పౌరులుగా రాణించి బంగారు భవిష్య త్తుకు ఎదగాలని సూచించారు ఉపాధ్య బృందం విద్యార్థి బృందం సరస్వతి పూజ నిర్వహిం చారు. చూపరులను విద్యార్థుల యొక్క సాంస్కృతి కార్యక్రమంలో ఆకట్టుకున్నాయి.

## రాష్ట్ర స్థాయి వక్త-2026 నేషనల్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న డా.ఎస్.ఇంతియాజ్ అహ్మద్, చిత్రంలో ప్రిన్సిపల్ వేణుగోపాల్


**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల జిల్లా నేషనల్ డిగ్రీ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు వక్త 2026 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నేషనల్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ యస్ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24న స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ కళాశాలలో బిసిఎ నాలుగవ సెమిస్టర్ చదువుతున్న యస్ అతికా ఫార్వీన్ ప్రథమ బహుమతి, యస్ హాబీబున్నిసా తృతీయ బహుమతి సాధించి కళాశాల కీర్తిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ నెల 28న గుంటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి వక్త 2026 పోటీల్లో నంద్యాల జిల్లా తరుపున ఈ ఇద్దరు విద్యార్థినులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సాయికుమార్, ఇంగ్లీష్ లెక్చరర్ హెప్సిబా తదితరులు పాల్గొన్నారు.

# 40 దేశాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకలాపాలు

- 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు కృషి
- ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం

ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాల్లో నంద్యాల జిల్లా కార్యాలయం

- రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డా.రామక్రిష్ణారెడ్డి



మాట్లాడుతున్న వక్తలు

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** ప్రపంచంలోని 40 దేశాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు నీలకంఠం అన్నారు. నంద్యాల జిల్లాలో గురువారం ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యాలయం మాధవ నిలయాన్ని పలువురు ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి నీలకంఠంతో పాటు డా.రామక్రిష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, పబ్బతి వేణు, విజయ ఆదిత్య, ఆవుల విజయభాస్క ర్రెడ్డిలు హాజరయ్యారు. నీలకంఠం మాట్లాడుతూ జిల్లా కార్యాలయాన్ని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో ఆర్ఎస్ఎస్ కార్యాలయాలు ఉన్నాయన్నారు. కొత్తగా నంద్యాల జిల్లా ఏర్పాటు చేశామన్నారు. డా.రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ శత జయంతి ఉత్సవాల్లో జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఆర్ఎస్ఎస్ చరిత్రలో నంద్యాల జిల్లా చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అందరి సహకారంతో తక్కువ వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. డా.అభిరుచి మధు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దేశ వ్యాప్తంగా సేవా, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తుందన్నారు. 2027 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కార్యాలయం సంఘ్ కార్యాకలాపాలకు ప్రేరణా కేంద్రంగా నిలుస్తుందన్నారు. పబ్బతి వేణు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో స్థిరమైన కార్యాలయం ఏర్పాటవడంతో కార్యకర్తలకు మార్గ దర్శకత్వం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మూడు రోజుల నృత్యోత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న పత్తి ఓబులయ్య



నృత్యం చేస్తున్న బాలికలు

**కర్నూలు కల్చరల్, మేజర్న్యూస్ :** టీజీ వెంకటేష్ ఫైన్ ఆర్ట్స్ ఆద్వర్యంలో సౌత్ ఏషియా ఫెటార్నీటి నృత్య ఉత్సవాలు గురువారం టీజీవి కళాక్షేత్రంలో కెవీ భార్గవ్ కుమార్ ఆద్వర్యంలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలను టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య ప్రారంభించి మాట్లాడారు. కేవలం శాస్త్రీయ నృత్యంలో 300మంది బాలికలు కర్నూలు జిల్లాకు చెందిన వారు పాల్గొనడం ఒక రికార్డు అన్నారు. దీంతో పాటు జనపద నృత్యం, వకృత్వ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో మరో 500మంది పాల్గొంటున్నట్లు తెలిపారు. భార్గవ్ కుమార్ మాట్లాడుతూ ప్రదర్శన చేసిన బాలబాలికలందరికి సౌత్ ఏషియా ఫెటర్నీటి సంస్థ ప్రశంసాపత్రాలు అందచేస్తుందన్నారు. మొత్తం 800మంది పాల్గొనగా విజేతలకు టీజీ వెంకటేష్ బహుమతులను అందచేస్తారని తెలిపారు.

# మురికికూపంగా మున్సిపల్ పార్కు..!



పార్కు గేటు ముందు పడేసిన చెత్తా చెదారం



అపరిశుభ్రంగా ఉన్న పార్కు లోపలి భాగం

**కల్లూరు, మేజర్న్యూస్ :** కల్లూరు అర్బన్ పరిధిలోని ముజఫర్నగర్లో ఉన్న మున్సిపల్ పార్కు మురికికూపంగా తయారైంది. స్థానిక ప్రజలు చెత్తాచెదారం వేయడంతో అహ్లాదక రంగా ఉండాల్సిన పార్కు మురికికూపంగా తయారై ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపల్ అధికారులు పార్కుల అభివృద్ధి కృషి చేస్తుంటే ముజఫర్ నగర్లోని పార్కు మాత్రం అందుకు భిన్నంగా ఉంది. సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పార్కును శుభ్రం చేసి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు



**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** పదవ తరగతి జీవితానికి తొలిమెట్టు అని బాలాజీ జోతిర్మయి కళాశాల కరస్పాండెంట్ మురళీబాబు, శాస నర్సింగ్ హోమ్ డాక్టర్ కిరణ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా నాయకులు సునీల్ రాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నిర్వహించిన మోడల్ టెస్ట్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 10వ తరగతి మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైంది. పబ్లిక్ పరీక్షపై విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందని, ఈ రకంగా విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సమయం దృష్టిలో పెట్టుకొని బాగా చదివి బాగా రాయాలన్నారు. ఈ బహుమతులు మున్సిపల్ పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం సుధాకర్ మాజీ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సంయుక్త పట్టణ కార్యదర్శి శశిధర్ మొదటి, రెండవ, 3వ బహుమతులు అందజేశారు. ఈ మోడల్ టెస్ట్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వృత్తి నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్‌:** విద్యార్థులు చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలను మెరుగు పర్చుకోవడం అవసరమని కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సి. జయామణి విద్యార్థులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని అమ్మిరెడ్డి నగర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలకు ఫ్రీ ఒకేషనల్ ఇండస్ట్రీయల్ విజిట్ కార్యక్రమంలో భాగంగా 6,7,8వ తరగతి విద్యార్థినీలకు రుద్రవరంలోని అటవి శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం వాటి స్వయం ఉపాధి ఎలా కల్పించుకోవచ్చో వివరించడం జరిగింది. అలాగే ఈ రంగంపై ఎలా అభివృద్ధి చెందవచ్చో అటవి శాఖ అధికారులు విద్యార్థినీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ జయామణి, ఉపాధ్యాయునీలు ఉమాదేవి, వరలక్ష్మి , ఒకేషన్ ఉపాధ్యాయురాలు సత్యవతి, కళావతి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్‌:** కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన జూటూరు పుష్పావతి (40) ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సలహాలతో జీవితంపై విరక్తి చెంది బుధవారం రాత్రి 1 వరి పంటకు ఉపయోగించే పెస్టిసైడ్ మందును తాగింది. చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకె ళ్లగా అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి రెఫర్ చేశారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక జూటూరు పుష్పావతి మృతి చెందింది. మృతురాలి తల్లి గుర్రం శాంతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని కొలిమిగుండ్ల ఎస్.ఐ తెలిపారు.


మృతి చెందిన పుష్పావతి

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** కోడుమూరు పట్టణంలో నాలుగు దశాబ్దాలుగా ఇబ్బంది పడుతున్న రజక కాలనీవాసుల కల నెరవేరింది. కర్నూలు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిల ఆదేశాల మేరకు జిడిపి చైర్మన్ కెఈ మల్లికార్జున గౌడ్ సహకారంతో జనరల్ ఫండ్స్ కింద రూ. 7లక్షలు నిధులు మంజూరయ్యాయి. గురువారం సిసి రోడ్డు నిర్మాణానికి కోడుమూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బిపి ఎల్లప్ప నాయుడు, బి శ్రీనివాసులు, ఈరన్న, బాషలు భూమి పూజ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గత 40ఏళ్ల నుంచి వర్షాకాలంలో బురదలో నడుస్తూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని ఇన్ని రోజులకు డి విష్ణువర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరిల సహకారంతో మా కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


భూమి పూజ చేస్తున్న మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్ప నాయుడు

# రిజిస్ట్రార్‌ను తొలగించాలి

కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ : రాయలసీమ యూనివర్సిటీ ఖజానాకు కన్నం వేసిన రిజిస్ట్రార్ ను తొలగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ నాగార్జున, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ, పిఎస్ఎఫ్ నాయకులు మౌలాలిలు డిమాండ్ చేశారు. గురువారం యూనివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం ముందు వీసీ ఇచ్చిన హామీలకు చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం ఉన్నతాధికారులకు బుద్ధిని ప్రసాదిం చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ అనేక అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రిజిస్ట్రార్‌ను తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఆర్‌పిఎస్ఎఫ్ సంఘాల నాయకులు వంశీ, అమర్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

# డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమంపై అవగాహన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల బాలుర వసతి గృహంలో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం టూ టౌన్ సిఐ అస్సర్ బాషా ఈగల్ బృందంతో కలిసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల చెడు ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం చట్టపరంగా నేరమని తెలిపారు. వాటికి దూరంగా ఉంటూ భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలపై సమాచారం ఉంటే పోలీసులకు లేదా 1972 టోల్‌ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం, పోలీసులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

# నీటి వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలి

◆ కమిషనర్ పి విశ్వనాథ్

**కర్నూలు (కేఎంసీ), మేజర్‌న్యూస్ :** తాగునీటి వ్యవస్థను సమర్థవం తంగా నిర్వహించడానికి ఇంజనీరింగ్ విభాగ అధికారులు, సచివాలయ తాగునీటి సరఫరా విభాగ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నగరపాలక కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో పాటు జూమ్ ద్వారా అమినిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అతిసారా ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం అన్ని సచివాలయాల పరిధిలో అమినిటీస్ కార్యదర్శులు, తాగునీటి సరఫరా సిబ్బంది సంయుక్తంగా క్లోరిన్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు 15రోజులకు ఒకసారి నీటి ట్యాంకులను శుభ్రపరచాలని, ఆర్‌సి రిజిస్టర్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న పైప్‌లైన్ల తొలగింపులో జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుండి ఫిర్యాదులు, పత్రికల్లో వార్తలు వచ్చేంత వరకు వేచి ఉండకుండా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ప్రజల్లో తిరిగితేనే సమస్యలు స్పష్టంగా తెలుసుకుంటామని ఏఈలు, డిఈలు, అమినిటీస్ కార్యదర్శులతో కలిసి ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని, నిధుల లభ్యతను బట్టి గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు పవన్ కుమార్ రెడ్డి, నరేష్, క్రిష్ణలత, శ్రీనివాసన్, సూపరింటెండెంట్ మంజూరు బాష, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైష్ణవి, ఖాసీం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్ పి విశ్వనాథ్

# 2న మండల మీట్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తిప్పన్న అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మా ర్చి 2వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ నాగ అనసూయ తెలిపారు. ఈ సమావేశాని కి జడ్‌పిటిసిలు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అలాగే అన్ని శాఖల అధికారులు తమ శాఖల నివేదికలను సిద్ధం చేసుకుని సమావేశానికి తీసుకురావాలని సూచించారు.

# మహిళను కాపాడిన ట్రాఫిక్ పోలీసు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్ సమీపంలోని కుందూ నదిలోకి దూకి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన మహిళను ట్రాఫిక్ పోలీసులు సమయస్ఫూర్తితో రక్షించారు. విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చాంద్‌బాషా సిబ్బందితో అక్కడికి చేరుకుని మహిళ దూకేందుకు ప్రయత్నించడాన్ని చూసి అడ్డుకున్నారు. పోలీసు సిబ్బంది నాగయ్య, కలాం, నాగశేషు సహాయంతో మహిళను కాపాడారు. కుటుంబ సమస్యలే కారణంగా బాధితురాలు తెలిపింది. అనంతరం కుటుంబ సభ్యుల సమక్ష్యంలో ఇంటికి చేర్చారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధ్యక్షురాలు తొలగింపునకు ఉత్తర్వులు జారీ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల అధ్యక్షురాలుగా ఉన్న సువర్ణమ్మపై జనవరి 31న మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎన్నికల అధికారిణి ఆత్మకూరు డివిజన్ ఆర్డీఓ సమక్ష్యంలో అవిశ్వాస తీర్మాణం జరిగింది. ఎంపీపీ సువర్ణమ్మపై పెట్టిన అవిశ్వాస తీర్మాణం 7 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమెకు వ్యతిరేకంగా ఆమోదం తెలుపారు. దీంతో అవిశ్వాస తీర్మాణం మేరకు జివో నెంబరు 15, ఫిబ్రవరి 26న గురువారం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మండల అధ్యక్షురాలు సువర్ణమ్మను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఎంపీపీ ఎన్నికను ఉత్తర్వుల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# మనస్సు నియంత్రణతో విజయం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాథమిక శాస్త్ర విభాగం, అంతర్గత నాణ్యత భరోసా విభాగం సంయుక్తంగా విద్యార్థుల కోసం మనస్సు నియంత్రణ కళ అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో హరి జహ్నుద్వీప నితై దాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏకాగ్రత, ఒత్తిడి నియంత్రణ, మానసిక ధృడత్వం పెంపొందించుకునే మార్గాలను వివరించారు. ధ్యానం, సమయపాలన, క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి మాసిక సైర్యం, ఆత్మవిశ్వాసం ముఖ్యమని తెలిపారు. పోటీ ప్రపంచంలో నిలవాలంటే ఏకాగ్రత, సమయపాలన అవసరమని తెలిపారు. డా.బి. శేషయ్య మాట్లాడారు.


మాట్లాడుతున్న హరి జహ్నుద్వీప నితై దాస్

# మహిళ భద్రతపై అవగాహన కార్యక్రమం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీలో గల గురురాఘవేంద్ర మహిళల వసతిగృహంలో మహిళ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం జావళి సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రెండవ పట్టణ సిఐ అస్రార్‌భాష మహిళల భద్రత, వసతిగృహంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, పరిసరాల్లో లైటింగ్ ప్రభుత్వం చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రతపై జాగ్రత్తలు వివరించారు. అనుమానాస్పద సందేశాల వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న సిఐ అస్రార్ బాష

# పరిశోధన రంగంపై ప్రత్యక్ష అవగాహన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఫిబ్రవరి 26, 27 తేదీలలో రెండు రోజుల పరిశ్రమ పర్యటన నిర్వహించారు. కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి. శంకర్‌నాథ్ నేతృత్వంలో విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ సాంకేతిక కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆధునిక పరిశోదన ప్రయోగశాలలు, ఆవిష్కరణ కార్యక్రమాలు, పరిశ్రమ అనుసంధాన విధానాలను విద్యార్థులు ప్రత్యేక్షంగా గమనించారు. ఈ పర్యటనతో పరిశోధన రంగంపై అవగాహన పెరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ఎంవి సుబ్రహ్మణ్యం, విభాగాధిపతి మల్లికార్జునరావు తెలిపారు.



పరిశ్రమ అవగాహన పర్యటనలో శాంతిరామ్ ఇంజనరీంగ్ కళాశాల విద్యార్థులు

# యూనిక్ ఐటి నమోదు తప్పనిసరి

చాగలమర్రి, మేజర్‌న్యూస్‌: పొలం కలిగి ఉన్న ప్రతి రైతు 11 అంకెల యూనిక్ ఐడి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజి రైతులను కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ యూనిక్ ఐడి ఉన్న రైతులకు మాత్రమే పి.ఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర ప్రభుత్వ పథకాలు పొందడానికి అర్హులన్నారు. ఫిబ్రవరి 28వ తేదీలోపు రైతులు తమ పొలం ఉన్న రైతు సేవ కేంద్రంను సంప్రదించాలన్నారు. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 6992మంది రైతులు 11అంకెల యూనిక్ ఐడికి నమోదు చేసుకున్నారన్నారు. ఈ యూనిక్ ఐడి నమోదు కొరకు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాసుపుస్తకము, ఆధార్ లింకైన మొబైల్ నెంబరుతో రైతు సేవా కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.


వ్యవసాయ అధికారి రంగనేతాజి

## యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.వంశీగౌడ్


నియామక పత్రాన్ని అందుకుంటున్న పి.వంశీగౌడ్

డోన్, మేజర్‌న్యూస్‌: నంద్యాల జిల్లా బీజేపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.వంశీగౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఏపి బీజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాధవ్ నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్‌రెడ్డి సూచనల మేరకు గురువారం నంద్యాల జిల్లా బీజేపి యువమోర్చా నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా బీజేపి అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపి యువమోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు సిలివేరి వెంకటేష్ సమక్షంలో బీజేపి యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.వంశీగౌడ్‌ను నియమించారు.

## బీజేవైఎం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా అరుణ్‌కుమార్


నియామక పత్రాన్ని అందుకుంటున్న అరుణ్‌కుమార్

డోన్, మేజర్‌న్యూస్‌: బీజేపి యువమోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడు సిల్వేరి వెంకటేష్ నేతృత్వం లోని బీజేవైఎం యువమోర్చా ఉపాధ్యక్షుడిగా డోన్ పట్టణానికి చెందిన ఎస్.అరుణ్‌కుమార్‌ను గురువారం ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్‌కు నంద్యాల జిల్లా బీజేపి అధ్యక్షుడు అభిరుచి మధు అభినందనలు తెలియజేసి ప్రశంస పత్రాన్ని అందజేశారు. బీజేపి పార్టీ పెద్దల సలహాలు, సూచనలు పాటిస్తూ నంద్యాల జిల్లాలోని యువతలో పార్టీ యొక్క సిద్ధాంతాలను తెలియజేస్తూ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్ అన్నారు.

## గ్రామాల్లోని బెల్టు షాపుల దందాను అరికట్టాలి


మాట్లాడుతున్న జే.మహేష్

ప్యాపిలి, మేజర్‌న్యూస్‌: ప్యాపిలి మండలంలోని గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపుల వలన పేద, మధ్యతరగతి ప్రజల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రభుత్వం బెల్టుషాపుల దందాను అరికట్టే విధంగా కఠినచర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్, మండల కార్యదర్శి జె.మహేష్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి జే.మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, ఎక్సైజ్ చట్టాలను తుంగలో తొక్కి, కొందరు బెల్ట్‌దందా దారులు గ్రామాలను మద్యం మత్తులో బానిసత్వంలోకి నెట్టేస్తున్నారన్నారు. ప్రభుత్వం అనుమతులు లేని బెల్ట్ దందాను నియంత్రించకపోతే సిపిఐ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ నాయకులు చంద్రుడు, రాము, నాగన్న, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఉరుసు ఏర్పాట్లను పరిశీలించిన రూరల్ సీఐ


దర్గా పరిసరాలను పరిశీలిస్తున్న రూరల్ సి.ఐ రమణ

చాగలమర్రి, మేజర్‌న్యూస్‌: మండలంలోని పెద్దవంగలి గ్రామంలో వెలిసిన అత్యంత మహిమాన్విత హజరత్ శ్రీ దస్తగిరిస్వామి స్వామి ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ఆళ్లగడ్డ రూరల్ సి.ఐ బి.వీరమణ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఉరుసు ఏర్పాట్లు గురించి కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఉరుసు మహోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. మార్చి 1న గంధం, మార్చి 2న ఉరుసు ఏర్పాట్లను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## భక్తి భావంతో మానసిక ప్రశాంతత


విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఫిరోజ్, గుంటుపల్లి హరిబాబు

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు. నంద్యాల పట్టణంలోని టెక్కలోని నాగలకట్ట గౌరి సమేత స్ఫటిక లింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవస్థానంలో నవగ్రహ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఫిరోజ్‌ను, మార్కెట్ యార్డు ఛైర్మెన్ గుంటుపల్లి హరిబాబును పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఫిరోజ్ మాట్లాడుతూ లోక కల్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మెన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ భక్తులు కలిసికట్టుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ముఖ్యఅతిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 134వ వార్డు టీడీపీ ఇంచార్జి మధుసాయి, గోవిందనాయుడు, స్వామినాయక్, ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మెరుగుపడాలి

◆ కలెక్టర్ రాజకుమారి


మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై సానుకూల అభిప్రాయం మెరుగుపడా లంటే సేవల నాణ్యతను మెరుగుపర చాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మెడికల్ ఆఫీసర్లు, పిహెచ్‌సి వైద్యులు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటిండెంట్, తదితరులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన సమయంలో వైద్యం అందేలా దృష్టి సారించాలని అన్నారు. పెద్దమ్మునూరు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద వైద్య సేవలపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఉన్నట్లు గుర్తించినందున అక్కడ వైద్యులు సేవా దృక్పదంతో వ్యవహరించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. అలాగే ఆళ్లగడ్డ పిహెచ్‌సిపై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో సేవల్లో లోపాలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు సకాలంలో చికిత్స, అవసరమైన సేవలు అందేలా సూపరింటిండెంట్ సేవలు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల ఖాళీ పోస్టులు లేకుండా వెంటనే భర్తీ ప్రక్రియ చేపట్టాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అవసరమైతే మెచ్‌డిఎస్ నిధులను వినియోగించి శానిటేషన్ మెరుగుపరచాలని అన్నారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉండి మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు అందించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డా.శారద, పిసిహెచ్‌ఓస్ డా.లలిత, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య


మృతి చెందిన నాగకృష్ణ

ప్యాపిలి, మేజర్‌న్యూస్‌: సాగుచేసిన పంటకు సరైన దిగుబడి రాక, మనస్తాపానికి గురై ఆత్మ హత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన దర్శినేని నాగకృష్ణ(36) అనే రైతు రెండు ఎకరాలలో మొక్కజొన్న పంట సాగుచేశాడు. దాదాపు మూడేళ్ళుగా వేసిన పంటకు సరైన దిగుబడి రాక, పెట్టిన పెట్టుబడి చేతికి అందకా, చేసిన అప్పులు దాదాపు రూ.10లక్షలు మేరా భారం రోజురోజుకు పెరిగిపోవడంతో మనస్తాపానికి గురై, జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య దర్శినేని కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జలదుర్గం ఎస్సై అనీల్‌కుమార్ కేసు నమోదు చేసుకొని, విచారణ చేస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు, భార్య కళావతమ్మ ఉన్నారు.

అరుణమ్మ కుటుంబానికి

## ఆర్థికసాయం

సి.బెళగల్ మేజర్ న్యూస్ : సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన అరుణమ్మ కుటుంబానికి సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వివిఏల సంఘం 50వేలు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది పెద్దపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలకల్ గ్రామానికి చెందిన వివిఏ అరుణమ్మ మృతి చెందిన అరుణమ్మ కుటుంబానికి సిఐటియు ఆధ్వర్యంలో వివిఏల సంఘం కొంత ఆర్థిక సాయం అందించిన వివిఏలకు సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. అందులో భాగంగా గురువారం జిల్లా సిఐటియు నాయకులతో కలిసి మండల వివిఏ సంఘ నాయకులు అరుణమ్మ భర్త వెంకటేశ్వర్ల రెడ్డి కి 50వేల చెక్ ను అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు మోహన్,వివిఏ సంఘ జిల్లా నాయకులు రంగన్న,సుంకన్న,గోపాల్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పక్కాదారి పడుతున్న సర్వే

వెలుగోడు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలలో ఒక్కటైన ఏకీకృత సర్వే పేరుతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల యొక్క ఆర్థిక స్థితి గతులు కనుగొన్నవడానికి ఈ సర్వేను గ్రామ స్థాయిలో స్వర్ణ గ్రామ సిబ్బంది పట్ట స్థాయిలో వార్డు ఉద్యోగుల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. ఈ సర్వే ద్వారా నిజమైన అర్హులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని తలపెట్టే అన్ని పథకాలకు చేరువ చేస్తుంది. కాని వెలుగోడు మండలం రేగడగూడూరు అధికారి శివుడు తన అల్లుడైన రవితో ఏకీకృత సర్వేను నిర్వహించడం జరుగుతుంది. ఒక అధికారి లేకుండా విధి విధానాలను అర్థం కానీ వ్యక్తితో సర్వే నిర్వహించడం చూస్తుంటే సర్వేకు ఉన్న ప్రాధాన్యత గ్రామ స్థాయిలో అర్థం పడుతుంది. దీనిపై స్థానిక పంచాయితీ కార్యదర్శిని వివరణ అడగగా ప్రభుత్వ లాగిన్ ఇచ్చి ఎవరితో అయిన ఈ సర్వేను నిర్వహించవచ్చునని నిర్లక్షధోరణితో సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెల వేలకు వేలు జీతాలు ఇచ్చి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అనర్హులను గుర్తించి అర్హులకే సంక్షేమ పథకాలు అందాలని సంకల్పంతో ఇటువంటి సర్వేలు నిర్వహిస్తుంటే ఇలాంటి సర్వేలను ఇలాంటి అధికారులు పక్కదోవ పట్టించడం విమర్శల పాలౌవుతుంది. ఉన్నతాధికారులు స్పందించి ఈ విధంగా సర్వే నిర్వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి


కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షలో అంగన్వాడీ కార్యకర్తలు

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ముగి శాయి. ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం పెంపు, ఖాళీ పోస్టుల భర్తీ, సంక్షేమ సౌకర్యాల అమలు వంటి డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. ఈసందర్భంగా మార్చి 2న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని అంగన్వాడీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్షలకు ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేబారాణి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, తోట మద్దులు, లక్ష్మణ్, మహమ్మద్ గౌస్, నిర్మలమ్మ, సునీత, నాగరాణి, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, మంజులమ్మ, హరితమ్మ, రోజా రమణి, రేణుకమ్మ యూనియన్ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తనిఖీలు


పాల ప్యాకెట్లను తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ విజిలెన్స్ అధికారులు

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : నగరంలో పాల ఉత్పత్తి కేంద్రాల తనిఖీలు రెండోరోజు కొనసాగాయి. గురువారం నగరంలోని ఎఫ్ఎస్ఓ రాజగోపాల్, విజిలెన్స్ సిఐ పవన్ కుమార్‌ల నేతృత్వంలో లక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ సెంటర్, ఎల్‌వి డైరీ, జిఎం రెడ్డి డైరీ, విజయ పాల డైరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా కొన్ని శాంపిల్స్‌ను సేకరించి చెన్నైలోని ల్యాబ్‌కు పంపుతున్నట్లు వివరించారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ



ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం రుచిచూస్తున్న ఆర్‌జేడీ శ్యామ్యూల్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ఆదర్శ పాఠశాలను విద్యా ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించారు. గురువారం మండల ఆదర్శ పాఠశాలను ఆర్‌జేడీ (రీజియన్ జాయింట్ డైరెక్టర్) శ్యామూయేల్ డీఈఓ ఎల్ సుధాకర్ తో కలసి తనిఖీ చేశారు. ఈసందర్బంగా మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించిన అధికారులు పిల్లలతో కలసి రుచించారు. పిల్లలతో ముచ్చట్టించి మధ్యాహ్నం భోజనం అమలుపై అరా తీశారు. అనంతరం పాఠశాలలో అధ్యాపకులతో సమావేశం నిర్వహించిన అధికారులు మిస్సయిన ట్యాబ్ లపై అధ్యాపాకులను విచారించారు. వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుపై ఆరతీశారు. పదిలో వంద శాతం ఉతిర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మండల విద్యాధికారిణి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నూతన కార్యవర్గం ఎన్నిక

◆ అధ్యక్షులుగా సిలివేరి వెంకటేష్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా భారతీయ జనతా యువ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ అధిష్టానం నియమించింది. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, నంద్యాల జిల్లా బిజేవైఎం అధ్యక్షులు సిలివేరి వెంకటేష్‌లు నూతన కమిటీని ప్రకటించారు. నంద్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో నూతన కమిటీని విడుదల చేశారు. ఉపాధ్యక్షులుగా సి భవానీ, ఆరుణ్‌కుమార్, రవితేజరెడ్డి, ప్రేమ్ కుమార్, పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శులు ఎస్.విజయ భాస్కర్, పి.వంశీగౌడ్, కార్యదర్శులుగా కావ్యరెడ్డి, కల్యాణ్‌ఆచారి, భార్గవరాముడు, భరద్వాజ్, ఇంద్రారెడ్డి, వసంతకుమార్‌లతో పాటు సోషల్ మీడియా ప్రతినిధిగా మనోహర్‌ను నియమితులయ్యారు. నూతన కమిటీని అభిరుచి మధు, సిలివేరి వెంకటేష్‌లు అభినందించారు. అభిరుచి మధు మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.



నూతన కమిటీని అభినందిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు

యువతను పార్టీ సిద్ధాంతాల దిశగా సమీకరించాలన్నారు. జిల్లా పార్టీ బలోపేతానికి యువ మోర్చా కీలక పాత్ర పోషించాలన్నారు. నూతన కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. యువతే దేశ భవిష్యత్తు అన్నారు. యువ మోర్చా కార్యకర్తలు ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా రాజకీయాల్లో యువశక్తి కీలకంగా మారుతోందన్నారు. పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంలో యువ మోర్చా ముందుండాలన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను యువతలో విస్తృతంగా తీసుకెళ్లేందుకు కట్టుబడి పని చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేపట్టడం యువ మోర్చా ప్రధాన లక్ష్యమన్నారు.

## నీట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

◆ జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** దేశ వ్యాప్తంగా మే 3న నిర్వహించనున్న నీట్-యుజి పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. అమరావతి నుంచి నీట్ పరీక్షల డైరెక్టర్ జనరల్ ప్రదీప్ సింగ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్‌తో పాటు డిఈఓ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండు సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, టెక్కె జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1,320 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి కేంద్రాలలోకి అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1:30 గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, ఆధార్, పాన్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ లాంటి గుర్తింపు కార్డు, ఫోటో తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణ, నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగునీరు, వెలుతురు వంటి మౌలిక



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, అధికారులు

సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరీక్ష సమయంలో ఇన్విజలేటర్లు అభ్యర్థులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ ప్రదీప్ సింగ్ పరీక్ష నిర్వహణలో నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తెలిపారు. అవసరమైతే ప్రభుత్వ ఎయిడెడ్ కళాశాలలను కేంద్రాలుగా వినియోగించుకోవాలని సూచించారు. కేటాయించిన సామర్థ్యానికి 10 శాతం అదనంగా సీట్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతిపై బదిలీవేటు

◆ 2018 గ్రూప్-1 వివాదం నేపథ్యంలో చర్యలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తున్న నాగజ్యోతిపై బదిలీ వేటు పడింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు తక్షణమే బదిలీ చేస్తు అధికారులు ఉత్వర్వులు జారీ చేశారు. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ మెయిన్ పరీక్షల మూల్యాంకనంలో భారీ అక్రమాలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని కొందరు అభ్యర్థులు అప్పట్లో హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టిన అనంతరం అక్రమాలపై సిట్ ఆదేశిస్తు ఈ బ్యాచ్ ద్వారా ఎంపికైన ప్రస్తుత కీలక పదవుల్లో ఉన్న అధికారులను వెంటనే అప్రాధాన్యత పోస్టులకు బదిలీ చేయాలని స్పష్టం చేస్తు ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఆదేశించిన అధికారుల బదిలీల్లో జాప్యం జరగడంతో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణ కోరడంతో యంత్రాంగం వేగంగా స్పందించడం జరిగింది. దీంతో కీలక పదవిలో ఉన్న ఆర్డీఓ నాగజ్యోతిని పదవి నుంచి తప్పించి జిఎడికి అటాచ్ చేశారు. ప్రస్తుతం ఆర్డీఓ కార్యాలయ బాధ్యతలు ఇన్చార్జికి అప్పగించే అవకాశం ఉండగా, సిట్ విచారణ పూర్తయ్యే వరకు ఆర్డీఓ నాగజ్యోతికి ఎలాంటి కీలక బాధ్యతలు ఉండవని అధికార వర్గాలు వెల్లడించాయి.

## పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

**కర్నూలు జడ్పీ, మేజర్‌న్యూస్ :** కర్నూలు జడ్‌పి వారి ఆధ్వర్యంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఉప మండల అభివృద్ధి అధికారులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27పై ఒక్కరోజు శిక్షణ




మాట్లాడుతున్న నాసరరెడ్డి

కార్యక్రమం గురువారం నిర్వహించారు. శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి జి నాసరరెడ్డి, ఆదోని డివిఎల్‌డిఓ బాల కృష్ణారెడ్డి, ఆదోని డివిజనల్ పంచాయతీ అధికారిణి తిమ్మక్క, కర్నూలు డివిజనల్ పంచాయతీ అధికారిణి లక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా నాసరరెడ్డి మాట్లాడుతూ మన దేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలు పరిపాలనలో నేరుగా పాల్గొనే అవకాశం మన భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిందన్నారు. అందుకనుగుణంగా పరిపాలనలో క్షేత్ర గ్రామ స్థాయి నుండి ప్రజాస్వామ్యం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు స్వయం ప్రతిపత్తిని చట్టబద్ధతను కల్పించి స్థానిక ప్రభుత్వాలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. దీని ముఖ్య లక్ష్యం గ్రామ స్థాయిలో ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధి అందుకనుగుణంగా ప్రతి ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకుంటామన్నారు. అందులో భాగంగా ఇక్కడ ఒక్కరోజు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్‌పి డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్ గిడ్డేష్, సీనియర్ సహాయకులు వేణుగోపాల్, శేషన్న, అస్రఫ్ బాష, జగన్నాథం, జ్యోతిలు పాల్గొన్నారు.

## అత్యధిక సభ్యత్వ నమోదు లక్ష్యం

◆ నవనందుల నంద్యాలలో జనసేన జెండా పాతుదాం

◆ జనసేన రాష్ట్ర నాయకులు కిలారి వెంకటరోశయ్య

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** రాష్ట్ర వ్యాప్తంగా జనసేన సభ్యత్వ నమోదు అత్యధికంగా చేపట్టడమే లక్ష్యమని జనసేన రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అన్నారు. నంద్యాలలో ఉమ్మడి కర్నూలు జిల్లా సమన్వకర్త చింత సురేష్ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు హోటల్ సమావేశ భవనంలో జనసేన విస్తృత సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. నంద్యాల జనసేన నాయకులు భవనాశి వాసు పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రెండు వారాల సమయాన్ని ప్రతి జన సైనికుడు, వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నవనందులకు నిలయమైన నంద్యాలలో రాబోయే ఎన్నికల్లో జనసేన జెండా పాతుదామని పిలుపునిచ్చారు. నంద్యాల పార్లమెంటు



సభ్యత్వ నమోదు సమావేశంలో మాట్లాడుతున్న కిలారీ వెంకట రోశయ్య

పరిధిలోని ప్రతి నియోజకవర్గందలో ప్రతి మండలంలో పర్యటిస్తానన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేద్దామని కోరారు. స్వచ్ఛందంగా సభ్యత్వాలు తీసుకునేందుకు సమితా శక్తి చూస్తున్న యువతకు మరింత దగ్గర అవుదామన్నారు. చింతా సురేష్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదులో భాగస్వామ్యులు కావాలన్నారు. భవనాశి వాసు మాట్లాడుతూ జన సైనికులు ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదులో పాలుపంచుకోవాలన్నారు. నంద్యాల సమన్వయకర్త సుధాకర్ మాట్లాడుతూ అధినేత పవన్‌కల్యాణ్ స్వచ్ఛమైన పాలన అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. చందు, సుందర్‌లు మాట్లాడుతూ ప్రతి సైనికుడు అధిష్టానం ఇచ్చిన సమయం లోగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలన్నారు. మారాసు గురు మాట్లాడుతూ జిల్లాలో జనసేన బలోపేతానికి సభ్యత్వ నమోదు కీలకంగా మారుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన నాయకలు మల్లయ్య, జిల్లాలోని మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.